నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
వైఎస్ఆర్ కడప
శనివారం 05 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# మూడో కన్ను తెరవాలి

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగా శ్రమిస్తోంది. అసాంఘిక శక్తుల ఆటకట్టించడంలో గట్టి కృషి చేస్తున్నారు. అందుకు తగ్గట్టు ప్రభుత్వం కూడా అధునిక పరికరాలు పోలీస్ శాఖకు సమకూర్చాల్సి ఉంది. కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదు.

## పోలీస్ శాఖను వెక్కిరిస్తున్న సీసీ కెమెరాల కొరత

- 3వేల కెమెరాలు అవసరమని కోరిన ఎస్పీ అశోక్‌కుమార్
- కడప నగరంలోని కీలక సర్కిళ్ళలో కొత్త కెమెరాలు?
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పోలీస్ అధికారులు
- ప్రస్తుతానికి సీసీ ఫుటేజీల కోసం ప్రైవేటు కెమెరాలే దిక్కు
- సబ్ డివిజన్ల పరిధిలోనూ ఇదే పరిస్థితి


### 3వేల సీసీ కెమెరాలు అవసరం

**- ఎస్పీ అశోక్‌కుమార్**



కడప జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో అసాంఘిక కార్యక్రమాలను నివారించడానికి డ్రోన్లను వినియోగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ సీఎం చంద్రబాబు నాయుడుకు వివరించారు. ఇటీవల విజయవాడలో జరిగిన సమీక్ష సందర్భంగా జిల్లాలో 3 వేల సీసీ కెమెరాలు, విద్యాసంస్థల్లో 122 ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారు. శాంతిభద్రతల విషయం రాజీపడవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**



జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రంగా తీవ్రంగా శ్రమిస్తోంది. ఆసాంఘిక శక్తుల ఆటకట్టించడంలో జిల్లా పోలీసులు గట్టి కృషి చేస్తున్నారు. ఇటీవల నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు పోలీసులు కూడా అప్రమత్తతతో వ్యవహరించాల్సి ఉంది. సరైన టెక్నాలజీని అందిపుచ్చుకుని పరుగులు పెట్టాల్సి వస్తోంది. అందుకు తగ్గట్టు ప్రభుత్వం కూడా అధునిక పరికరాలు పోలీస్ శాఖకు సమకూర్చాల్సి ఉంది. అయితే ఎందుకో గత ప్రభుత్వం ఆదిశగా దృష్టి పెట్టలేదు. ఫలితంగా వేగంగా విస్తరిస్తున్న కడప నగరంలో సీసీ కెమెరాల కొరత పోలీస్ శాఖకు కొంత ఇబ్బందికరంగా మారింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ జిల్లాకు 3వేల సీసీ కెమెరాల అవసరాన్ని ప్రస్తావించారు. వాస్తవానికి జిల్లాలో కడపతో పాటు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, పులివెందుల తదితర సబ్ డివిజన్ల పరిధిలో సీసీ కెమెరాల సమస్య తీవ్రంగా ఉంది. ప్రైవేటు కెమెరాలపై ఆధారపడి ఫుటేజీని సేకరించుకుని కేసులు పరిష్కరించాల్సి వస్తోంది. కొత్త కెమెరాల ఏర్పాటుకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి జిల్లా పోలీస్ శాఖ ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికైతే సీసీ కెమెరాల కొరత పోలీస్ శాఖను వెక్కిరిస్తోంది.

(వార్త 2లో..)

## విద్యార్థినిల పట్ల లైంగికంగా వేధించిన

# ఉపాధ్యాయునికి దేహశుద్ధి

**బద్వేల్ మేజర్‌న్యూస్:**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో తమ స్వలాభం కోసం ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలలయాజమాన్యం నిర్లక్ష్యమో లేక విద్యాశాఖ అధికారుల అలసత్వమో గాని బద్వేల్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో అభం శుభం తెలియని చిన్నారుల పట్ల విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు విద్య పేరుతో ప్రత్యేక రూములోకి తీసుకువెళ్లి ఆ చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మరో ప్రక్క మీ తల్లిదండ్రులకు చెబితే మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తామని భయపెట్టడంతో విద్యార్థులను లైంగికంగా వేధిస్తూ వారినితీవ్ర మనోవేదన గురిచేస్తున్నారు. ఇందుకు దర్శనం ఈ రోజు

మిగతా 2పేజీలో




- ప్రైవేటు పాఠశాలలో బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టలేరా..!
- పర్యవేక్షణ కొరవడిన విద్యాశాఖ అధికారులు..
- పోలీసులు ఎన్ని అవగాహన సదస్సు నిర్వహిస్తున్న తప్పని లైంగిక వేధింపులు..
- సంఘటనలు జరిగినప్పుడే హడావుడి..
- మొన్న ఘటన మరవక ముందే నేడు మరో పాఠశాలలో మరోఘటన..

# మార్కెట్ కమిటీల జాతర



38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన - జిల్లాలో కమలాపురం, ఎర్రగుంట్లకు అవకాశం

కమలాపురంకు సిరిగిరెడ్డి రాఘవ రెడ్డి (టీడీపీ) - ఎర్రగుంట్లకు రామిరెడ్డి పల్లె నాగరాజు (బీజేపీ)

ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత

2లో

## భూ సేకరణ పనులు

# పూర్తి చేయండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప ప్రతినిధి- మేజర్ న్యూస్ జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా. త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పెండెన్సీపై.. శుక్రవారం




కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసీ అదితి సింగ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత తహశీలర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

మిగతా 3పేజీలో

## అకాల వర్షాలకు

# నేలకొరిగిన అరటి తోటలు..



- వడగండ్లు, గాలులతో కూడిన వర్షాలకు అరటి అతలాకుతలం,
- లక్షలాది రూపాయలు నష్టం
- లబో దిబోమంటున్న రైతన్నలు
- ఆత్మహత్యలే శరణ్యమంటున్న బాధితులు
- అధికారులు పంటతోటలు పరిశీలించి తగు నష్ట పరిహారం చెల్లిచాలని వేడుకొంటున్న రైతులు,
- పాలక,పక్షనాయకులు స్పందించాలని విజ్ఞప్తి

**కాశినాయన, మేజర్‌న్యూస్ :** అవధూత కాశి నాయన మండలం లోని సావి శెట్టి పల్లి గ్రామంలో రైతులు సుమారు 1000 ఎకరాలు అరటి తోటలు సాగు చేశారు గురువారం రాత్రి కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంట పూర్తిగా నేలమట్టమయ్యాయి దీంతో ఆ గ్రామంలోని రైతులు లబోదిబో అంటున్నారు. కోతకు వచ్చిన ఈ దిశలో పంట పూర్తిగా నేలపాలు కావడంతో రైతుల బాధలు వర్ణనాతీతం చంద్ర ఓబుల రెడ్డి అనే ఓ రైతు 14 ఎకరాలలో అరటి పంటను సాగు చేసి సుమారు రూ.20 లక్షల పైగా పెట్టుబడి పెట్టాడని ఇప్పుడు పంట పూర్తిగా నేలపాలు అయిందని ఆ రైతు గోడును వెళ్ళబోసుకున్నాడు రెండు రోజులు వర్షాలు రాకుండా ఉండి ఉంటే తాను పెట్టిన పెట్టుబడి వచ్చేదని ఇప్పుడు ఏమి చేయాలని అప్పులు చేసి సాగు చేసిన పంట చేతికి రాక నేలపాలు కావడంతో ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పు ఇచ్చినవారు తమ అప్పులు వడ్డీలతో సహా కట్టమని వెంటపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తీరా చూస్తే నోటికి వచ్చిన ఈ పంట నేడో

వార్త 2పేజీలో

# ఉపాధ్యాయునికి దేహశుద్ధి..!

(మొదటి పేజీ తరువాయి)



జరిగిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న ఏ వి ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అక్కడ కంప్యూటర్ ఉపాధ్యాయునిగావిధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థులను పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఈ విషయం వారి తల్లిదండ్రులకు చిన్నారులకు చెప్పకపోవడంతో అదే అదునుగా తీసుకొని ప్రతి దినం విద్యార్థుల పట్ల వికృత చేష్టలు మరింత పెరిగిపోవడంతో ఈనాటి ఆటపడి విద్యార్థుల తల్లి విద్యార్థులను పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. కంప్యూటర్ ఉపాధ్యాయుడు పెంచలేను పాఠశాల ఆవరణంలో ని దేహశుద్ధి చేశారు. మనకు తెలిసిన విశ్వవినీయ సమాచారం మేరకుఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయురాలు చిన్నారుల పట్ల ఉపాధ్యాయుడు చేస్తున్న వికృత చేష్టలు చూడలేక విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పినట్టు పలువురు చెప్పుకోవడం విశేషం. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు పాఠశాలలో ఇంతటి విద్యార్థుల పట్ల ఘోరం జరుగుతున్న పాఠశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదా అని యాజమాన్యాన్ని దుయ్యపట్టారు. ఆ క్రమంలో అక్కడే నిధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ టీచర్ పెంచలయ్యను విద్యార్థుల పట్ల అసభ్యంగా ఎందుకు ప్రవర్తించావు అంటూ నిలదీయడంతో ఉపాధ్యాయుడు చెప్పబోయే లోపల విద్యార్థులు తల్లిదండ్రులు పెంచలయ్యపై మూకము.డిగా దాడి చేసి దేహశుద్ధి చేశారు. విద్యార్థుల పట్ల ఆసభ్యంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఉపాధ్యాయుడు పెంచలయ్య పై పోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలిని పలువురు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పట్టణంలో మొన్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన మరువకముందే ఇప్పుడు ఏ వి ఆర్ స్కూల్ లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ ఆరో తరగతి చదువుతున్న విద్యార్థినిలపై అసభ్య ప్రవర్తన గురి చేయడం దారుణమైన విషయం అని పలువురు విమర్శిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రైవేట్ పాఠశాలలో నిత్యం ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు ఏ వి ఆర్ స్కూల్ లో ఇటువంటి సంఘటన జరిగిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు ప్రైవేట్ పాఠశాలలో వరసగా జరుగుతున్న సంఘటనలపై ఉన్నత అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని స్కూల్లో విద్యార్థులపై లైంగికంగా అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను తొలగించడమే కాకుండా మరో మారు ఇటువంటి సంఘటన జరగకుండా ఉండాలంటే తక్షణమే స్కూల్ గుర్తింపును రద్దు చేస్తే తప్ప ఇటువంటి సంఘటనలో జరగకుండా విద్యాశాఖ అధికా రి పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలతో పాఠశాల యందు జరిగే విషయాలు అడిగి తెలుసుకోక పోవడంతో ఏమైనా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పిల్లలు ఎవరికి చెప్పాలో తెలియక మదనపడుతూ ఉంటారు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు పిల్లలు వాళ్ళ తల్లిదండ్రులకు చెప్పకపోవడం తో మరింత వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం పరిపాటిగా మారింది. పాఠశాలలో కీచక మాస్టారు దేహశుద్ధి చేస్తున్న విషయాన్ని పోలీసులకు సమాచారం తెలపడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని టీచర్ పెంచలయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

## అకాల వర్షాలకు నేలకొరిగిన అరటి తోటలు

(మొదటి పేజీ తరువాయి)



రేపో కోతలు కోసి చేసిన అప్పులు తీర్చుకోవచ్చని ఆనందంగా ఉన్న ఆ రైతు రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయారు ఈ పంట నష్టపోయిన అటు ప్రభుత్వ అధికారులు ఇటు పాలకపక్ష నాయకులు స్పందించి ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు చేసిన అప్పులు తీర్చలేక చేతికి వచ్చిన పంటలు నేల పగలు కావడంతో మాకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రీ సర్వే పై అవగాహనా ర్యాలీ

**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రీ సర్వేతో గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని తహసీల్దార్ సరస్వతి అన్నారు.




శుక్రవారం మండలంలోని గుర్రంపాడులో ఏపీ రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా రీ సర్వే పై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక నాయకులు, రైతులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రీ సర్వే పై గ్రామ సభ నిర్వహించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకుడు ముండ్ల శ్రీనివాసులు రెడ్డి,అర్ఐ కౌశిక్,మండల సర్వేయర్ సోమశేఖర్,స్థానిక నాయకుడు వెంకట సుబ్బారెడ్డి,పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వీఆర్వో,విలేజ్ సర్వేయర్లు,వీఆర్ఏలు,రైతులు పాల్గొన్నారు.

# మూడో కన్ను.. తెరవాలి!

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్:**

జిల్లా కేంద్రమైన కడప నగరం రోజురోజుకు విస్తరిస్తోంది. పట్టణ శివారు ప్రాంతాలతో పాటు నగర నడిబొడ్డున ఉన్న సర్కిళ్ళలో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా మారాయి. కడప వాణిజ్య, విద్యా, వైద్యరంగాల్లో అభివృద్ధి చెందుతుండటంతో నగర వాసులే కాదు, ఇతర ప్రాంతాల నుంచి రోజూ వేలాది మంది కొత్త వ్యక్తులు నగరానికి వస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు, నేరాల జరిగినప్పుడు ముందుగా పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తారు. సీసీ కెమెరాల్లోని పుటేజీని సేకరిస్తారు. ఇదే కేసు పరిష్కారానికి ఎంతో కీలకంగా మరుతుంది. కడపలో 2017లో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) రూ.50 లక్షలు తన సొంత నిధులు సమకూర్చినట్లు తెలుస్తోంది. దీంతో నగరంలో సుమారు 250 వరకు సీసీ కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. నగరంలోని కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. దీంతో నేరాలు, ప్రమాదాల కేసుల దర్యాప్తులో ఈ సీసీ కెమెరాల పుటేజీ ఎంతగానో ఉపయోగపడింది. పోలీస్ స్టేషన్ నుంచే నేరుగా సీసీ కెమెరాల ద్వారా నగరాన్ని పర్యవేక్షించేవారు. వీటికి తోడు మరో 300 వరకు ప్రైవేటు వ్యక్తులు తమ వ్యాపార సముదాయాలు, ఆఫీసులు, బ్యాంకులు, ఏటీఎంలు వంటి కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఇలా 550 వరకు ప్రస్తుతం సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల నగర విస్తరణలో భాగంగా రోడ్లు, డ్రైన్ల మరమ్మత్తులు సాగుతున్నాయి. అనేక సర్కిళ్ళు ఆధునీకరించారు. దీంతో కొంత ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎంతో కీలకమైన కోటిరెడ్డి సర్కిల్, కృష్ణా సర్కిల్, వైజంక్షన్, ఆర్టీసి బస్టాండ్ అంబేడ్కర్ సర్కిల్, ఏడురోడ్లు, ఐటీఐ, బిల్టప్ వంటి ప్రాంతాల్లో కెమెరాలను తొలగించాల్సి వచ్చింది. ఆ తరువాత వాటి ఏర్పాటులో కొంత జాప్యం జరిగింది. ఇటీవల తొలగించిన సీసీ కెమెరాలు ఏమేరకు పని చేస్తున్నాయో పరిశీలించి కొన్నింటిని ఏర్పాటు చేశారు. మిగిలిన వాటి కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలుస్తోంది.

కాగా, నగరంలోని కీలక సర్కిళ్ళలో మ్యాట్రిక్స్ కంపెనీకి చెందిన 360 డిగ్రీల కెమెరాలు, పొడవాటి కెమెరాలున్నాయి. అవి నేరుగా రాష్ట్ర రాజధాని విజయవాడలోని కమాండ్ కంట్రోల్ రూంతో అనుసంధానించారు. వీటి ద్వారా పర్యవేక్షణ మొత్తం అక్కడి నుంచే సాగుతోంది. వీటిని కూడా నగరంలోని అన్ని సర్కిళ్ళలో ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కేవలం జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన కెమెరాలే కడప కమాండ్ కంట్రోల్ కేంద్రంతో అనుసంధానమై ఉన్నట్లు సమాచారం. అయితే జిల్లా పరిధిలో సీసీ కెమెరాల సంఖ్య మరింత పెంచాల్సి ఉంది. ప్రధానంగా నూతనంగా రూపుదిద్దుకున్న నగర శివార్లలోని సర్కిళ్ళపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. అదేవిధంగా కోటిరెడ్డి సర్కిల్, ఏడురోడ్లు, ఆర్టీసి బస్టాండ్ సర్కిల్, అప్సరా సర్కిల్, వైజంక్షన్, సంధ్యాసర్కిల్, ఐటీఐ, ఊటుకూరు సర్కిల్, జైన్ సర్కిల్ వంటి ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న వాటికి తోడు మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పోలీస్ శాఖ ప్రయత్నిస్తోంది.

**అన్ని సబ్‌డిజన్లలోనూ సీసీ కెమెరాల కొరత..**

జిల్లాలో కడపతో పాటు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, పులివెందుల తదితర సబ్ డివిజన్ల పరిధిలో సీసీ కెమెరాల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్నవాటి పరిస్థితి కూడా అధ్వానంగా ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో కమాండ్ కంట్రోల్ రూంతో కనెక్షన్ తెగిపోయి ఉత్సవ విగ్రహాల్లా ఉన్నాయి. వీటికి సకాలంలో మరమ్మతులు కూడా చేకపోవడంతో చాలా కెమెరాలు పూర్తిగా పనికి రాకుండా పోయినట్లు పోలీస్ అధికారులే చెబుతున్నారు. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు వంటి పట్టణ ప్రాంతాల్లో సీసీ కెమెరాల కొరతతో పోలీస్ శాఖకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత ప్రభుత్వంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి జిల్లా అధికారులు పంపిన ప్రతిపాదనలు బుట్టదాఖలైనట్లు తెలుస్తోంది. దీంతో కనీసం పాడైపోయిన కెమెరాలను బాగు చేయించేందుకు కూడా పోలీస్ అధికారులు వెనకడుగు వేసినట్లు సమాచారం. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త కెమెరాల ఏర్పాటుకు జిల్లా పోలీస్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రభుత్వ నుంచి అనుమతి లభించగానే కొత్త కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శాంతిభద్రత పరిరక్షణలో తీవ్రంగా శ్రమిస్తున్న పోలీస్ శాఖకు జిల్లాలో అవసరమైన కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను కట్టడి చేసేందుకు మరింత ఉత్సాహంతో పని చేస్తారని చెప్పవచ్చు.

# భూ సేకరణ పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగా.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంలబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. అలాగే.జిల్లాలో ఏర్పాటు చేస్తున్న.. మూడు రకాలైన సోలార్ అనుబంధ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను, ఇతర అనుమతులను క్లియర్ వెంటనే.క్లియర్ చేయాలన్నారు. రోడ్డు విస్తరణ, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాధనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అంశాలను దాదాపుగా అధిగమించామన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనులకు సంబందించి ఇప్పటికే రిలీజ్ చేసిన అవార్డు వివరాల గురించి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో.. జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య, ఎన్ హెచ్ఏఐ ఎస్డీసి వెంకటపతి, పీడి అశోక్ కుమార్, డిప్యూటీ మేనేజర్లు వేణు గోపాల్, సుదర్శన్ కుమార్, ఆర్,బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, నెడ్ క్యాప్ జిల్లా అభివృద్ధి అధికారి ఎల్లారెడ్డి, వివిధ సోలార్ పవర్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీల జాతర

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కొనసాగుతోంది. తాజాగా శుక్రవారం 38 నామినేటెడ్ పోస్టులకు సంబంధించి మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ లను ప్రభుత్వం ప్రకటించింది. అందులో టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన నేతలకు ఈ పోస్టులు కట్టబెట్టింది. కడప జిల్లాకు సంబంధించి కమలాపురం, ఎర్రగుంట్ల మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ లను నియమించింది. కమాలాపురంను టీడీపీకి కేటాయించి సిరిగిరెడ్డి రాఘవ రెడ్డిని ఛైర్మన్ గా, ఎర్రగుంట్ల మార్కెట్ కమిటీని బీజేపీకి కేటాయించి రామిరెడ్డి పల్లె నాగరాజును ఛైర్మన్ గా ప్రకటించింది. జిల్లాలని మొత్తం 10 మార్కెట్ కమిటీల్లో ఇప్పటివరకు రెండు జాబితాల ద్వారా 3 మార్కెట్ కమిటీలకు నియామకం పూర్తయింది. మొదటి జాబితాలో మైదుకూరు మార్కెట్ కమిటీకి ఛైర్మన్ ప్రకటించగా ప్రస్తుతం రెండు కమిటీలకు ప్రభుత్వం ఛైర్మన్ లను నియమించింది. మిగిలిన ఏడు కమిటీలకు త్వరలోనే ఛైర్మన్ లను ప్రకటించే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ప్రకటించిన ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది ప్రభుత్వం. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. ప్రస్తుత మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవుల కేటాయింపుల్లో సైతం మిత్ర ధర్మం పాటిస్తూ సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో ఏఎంసీ ఛైర్మన్ల పేర్లను ప్రకటించారు. మిగతా వారి పేర్లను సైతం మరికొద్ది రోజుల్లో ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## ఏవిఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి: డివైఎఫ్ఐ




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** బద్వేలు పట్టణంలోని ఏవిఆర్ స్కూలు గుర్తింపుని విద్యాశాఖ అధికారులు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఎన్జివో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన మరువక ముందే ఇప్పుడు ఏ వి ఆర్ స్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్ విద్యార్థిని పై అసభ్య ప్రవర్తన గురి చేయడం దారుణమైన విషయం అన్నారు.విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రైవేట్ పాఠశాలల్లో నిత్యం ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.ఏవిఆర్ స్కూల్లో ఇటువంటి సంఘటన జరిగిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో వరుసగా జరుగుతున్న సంఘటనలపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని స్కూలులో విద్యార్థినిలపై లైంగికంగా అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులని తొలగించడమే కాకుండా మరో మారు ఇటువంటి సంఘటన జరగకుండా ఉండాలంటే స్కూలు గుర్తింపును రద్దు చేస్తే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఆగి అవకాశం ఉంటుందన్నారు.తక్షణమే విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన కందులు ఆపరేటర్ను అరెస్టు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని ఇటువంటి స్టాఫ్ ని ఏర్పాటు చేసుకున్నటువంటి ఏవిఆర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని స్కూలు గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ నగర నాయకులు వంశీ పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎంపీడీవో శ్రీధర్ నాయుడు ద్వారా పంపిణీ చేయడం జరిగింది. సదరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయమని ఎంపీడీవో తెలిపినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

## పురోగమిస్తున్న ప్రకృతి వ్యవసాయం

### సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన 3 రోజుల శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 2 నుండి ప్రారంభమై, విజయవంతంగా ముగిసింది. ఐ.జి.జి.ఎ.ఎ.ఆర్.ల్ పులివెందులలో నిర్వహించిన ఈ శిక్షణలో 6వ, 7వ బ్యాచ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణలో ప్రకృతి వ్యవసాయ విధానాలు, వ్యవసాయ ఇన్‌పుట్స్ తయారీ, ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్, విత్తన గుళికలు (సీడ్ పెల్లటైజేషన్), ప్రకృతి వ్యవసాయ సూత్రాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తమ క్షేత్రస్థాయి పనితీరును మెరుగుపర్చుకోవడంతో పాటు, రైతులకు సమర్థవంతమైన మద్దతునివ్వగల స్థాయికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అమలు చేసేందుకు అవసరమైన అంశాలను ఈ శిక్షణ ద్వారా వివరించారని ఆయన అన్నారు. అంతేగాక, సిబ్బందికి మండల, గ్రామ స్థాయిలో కె.ఏ.పి కన్వర్జెన్స్ సమావేశాలను నిర్వహించే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్, అదనపు డిపిఎం వసంత కుమారి, ఎ.పి.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది హాజరయ్యారు.

## అధైర్య పడకు అండగా ఉంటాం

### పక్షవాతం సోకిన అభిమానిని పరామర్శించిన వైసీపీ నాయకులు రెడ్యం, సాయినాథ్ శర్మ




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** తమ అభిమానుడు ఆత్మీయతతో పలకరించే పెద్దచెప్పల్లి గ్రామం దళిత వాడకు చెందిన నామాల సుబ్బరాయుడుకు పక్షవాతం సోకడంతో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారనే విషయాన్ని తెలుసుకొన్న వైసీపీ రాష్ట్ర నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ శుక్రవారం సాయంత్రం నామాల సుబ్బరాయుడు గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రాజకీయంగా స్నేహపరంగా సుబ్బరాయుడు ఆప్తుడు కావడం తో విషయాన్ని తెలుసు కున్న నాయకులు సాయినాథ్ శర్మ, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి సుబ్బరాయుడు కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. అనారోగ్యం కారణంగా ఆలోచన చేయవద్దని తాము అన్నింటికి అండగా ఉంటామన్నారు. ఈ మేరకు సుబ్బరాయుడు కుటుంబానికి కొంత మేర ఆర్థిక సహాయం చేసారు. గ్రామానికి చెందిన అభిమానులు వైసిపి నాయకులు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడు నాగరాజా చారి, మైనార్టీ నాయకులు గౌస్ లాజం మైనార్టీ మండల కన్వీనర్, మహమ్మద్ షకూర్ , షేక్షావలి మహారాజ్ ,హాసన్ ,నామల రాజా,చంటి, చంద్రపాల్ ,సుబ్బన్న,సింహాద్రి, అప్పారావు పల్లె ,రవి యాదవ్, ఆది ,యేసు రత్నం, గుండాల లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వడగండ్లు గాలులతో కూడిన వర్షాలకు అరటి తోటలు నేలమట్టమయ్యాయి మరియు పొగాకు పంటలు తడసి ముద్దయ్యాయి , వందలాది ఎకరాలు సజ్జలుమరియు వరి ఇతర పంటలతో కూడా నష్టపోయిన రైతులు, చేతకొచ్చిన పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి దీంతో కోతకు వచ్చిన ఆ దశలో నేల పాలు కావడంతో రైతుల బాధలు వర్ణనాతీతం ఉంది సుమారుగా పంటలు ఖర్చులు సుమారుగా లక్షల పైగా పెట్టుబడి పెట్టారు ఇప్పుడు పంట పూర్తిగా నేలపాలు అయిందని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం స్పందించి అధికారుల ద్వారా ఒక ప్రణాళిక తయారు చేసి పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## తులసి రెడ్డిని కలిసిన శివమోహన్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త శివామోహన్ రెడ్డి శుక్రవారం వేంపల్లిలో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డిని కలిశారు. త్వరలో జమ్మలమడుగు నియోజకవర్గం లో వివిధ సమస్యల మీద,ప్రత్యేకించి ఉక్కు కర్మాగారానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరపున పాద యాత్ర చేపడతామని,అందుకు ముఖ్య అతిథిగా రావాలని తులసి రెడ్డిని ఆహ్వానించారు. శివమొహాన్ రెడ్డితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు శివకుమార్,వరప్రసాద్,రెడ్డి,శ్రీనాథ్ తులసి రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రామాంజనేయ రెడ్డి, బద్రి, రమణ, నాగరాజు, మదార్,చందూ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగా.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయిన వారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. అలాగే... జిల్లాలో ఏర్పాటు చేస్తున్న.. మూడు రకాలైన సోలార్ అనుబంధ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను, ఇతర అనుమతులను క్లియర్ వెంటనే.క్లియర్ చేయాలన్నారు. రోడ్డు విస్తరణ, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాధనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అం శాలను దాదాపుగా అధిగమించామన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనులకు సంబందించి ఇప్పటికే రిలీజ్ చేసిన అవార్డు వివరాల గురించి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో.. జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య, ఎన్‌హెచ్ఏఐ ఎస్డీసి వెంకటపతి, పీడి అశోక్ కుమార్, డిప్యూటీ మేనేజర్లు వేణుగోపాల్, సుదర్శన్ కుమార్, ఆర్‌బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, నెడ్ క్యాప్ జిల్లా అభివృద్ధి అధికారి ఎల్లారెడ్డి, వివిధ సోలార్ పవర్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలు లక్ష్యంగా పనిచేస్తా

### బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పెద్ద ఓబన్న



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలో శాంతి భద్రతలను నెలకొల్పడం లక్ష్యంగా పనిచేస్తానని వల్లూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న తెలిపారు, శుక్రవారం మండల పరిధిలోని వల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు, ఈయన తొండూరు మండలం ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు, ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయడం రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులకు అవగాహన కల్పించడం ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి సారించి అక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా చూడడం వంటి కార్యక్రమాలను చేపడతామన్నారు, అసాంఘిక కార్యకలాపాలు మట్కా, జూదం, బెట్టింగ్ వంటి వాటిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించే విధంగా చర్యలు చేపడతామన్నారు, ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ వారికి తెలియజేయాలన్నారు..

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : టూ టౌన్ సీఐ సదాశివయ్య



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో ఎంతటి వారైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని టూ టౌన్ సీఐ సదాశివయ్య తెలిపారు. టూ టౌన్ సిఐగా శుక్రవారం సదాశివయ్య బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి పిటిసి నుండి ప్రొద్దుటూరుకి ఆయన సీఐగా బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ టూ టౌన్ సిఐగా వున్న యుగంధర్ బదిలీపై ఆళ్లగడ్డకు వెళ్లారు.

## వాన తాటికి పంట పూర్తిగా నాశనం

**కాశినాయన మేజర్‌న్యూస్:** కాసినాయన మండలం గొంటువారిపల్లె, బాలయపల్లె,గంగణపల్లె గ్రామాలలో గురువారం అర్ధ రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.రైతులు పండించిన అపరాల పంటలు, ఎండు మిర్చి,పసుపు కొమ్ములు,ఇంటికి తెచ్చుకొని కలములల్లో ఎంటబెట్టుకున్నారు.ఆకస్మితంగా వచ్చిన వానికి రైతులు ఉక్కిరి బిక్కిరయ్యారు.వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయిందని రైతులు వాపోయారు..బంధువుల సహాయంతో అర్ధ రాత్రి నీళ్లల్లో మునిగిన అపరాలను ,మిర్చిని కొంత మేర సురక్షితపరచుకున్నారు.కొంతమేర నష్టం జరిగిందని కన్నీరు మున్నీరుగా విలపించారు.అదేవిధంగా మండలంలో అక్కడక్కడ చేతికందిన పంటలు భారీ వానతాటికి నేలకొరిగిందని గ్రామస్తులు తెలిపారు.ప్రభుత్వం నష్టాల్లో ఉన్న రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# వక్ఫ్ బిల్లుపై వైసీపీ ద్వంద వైఖరి

**టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డి**

**ఈనెల 11న ఒంటిమిట్టకు సీఎం చంద్రబాబు**



**కడప -మేజర్‌న్యూస్ :** వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంపై వైసీపీ ద్వంద వైఖరి అవలంబిస్తోందని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి(వాసు) పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్‌లో ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైసిపి 22 మంది ఎంపీలు సవరణకు అనుకూలంగా ఓట్లు వేశారా, లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించింది టిడిపి ప్రభుత్వమే అని, ఇమామ్, మౌజ్ లకు జీతాలు తీసుకువచ్చి, హాజ్ స్ నిర్మించి, ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి చంద్రబాబు కృషి చేశారని చెప్పారు. కడపలో డాక్టర్ ఖలీల్ భాషాకు రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఎన్టీఆర్ మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు ఉన్నత స్థానం కల్పించారని, వారి అభ్యున్నతికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. బిల్లు సవరణ ప్రతిపాదించిన పార్టీ టిడిపినే అన్నారు. గతంలో కాంగ్రెస్, వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలను అధికారికంగా ప్రకటించాయా అన్నారు. 2014 చంద్రబాబు అధికారంలో ఉరుసు ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేలా ప్రకటించారని చెప్పారు. వైసిపి నాయకుల విష ప్రచారాన్ని ముస్లిం, మైనార్టీలు నమ్మక, తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముస్లిం మైనార్టీలు ప్రభుత్వంపై విశ్వాసంగా ఉండాలని, అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

**ఈనెల 11న ఒంటిమిట్టకు సీఎం చంద్రబాబు..**

ఈనెల 11న ఒంటిమిట్ట కోదండ రామస్వామి కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేలు నియోజకవర్గంలో గురువారం రాత్రి ఈదర గాలులు, వడగండ్లతో కురిసిన అకాల వర్షానికి వందలాది ఎకరాలలో అరటి తోటలు, పొగాకు పంటలు, సజ్జలు, వరి నేలమట్టమయ్యాయని ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి తెలిపారు. చేతికొచ్చిన పంటలు వర్షం ధాటికి నేలమట్టం కావడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉందన్నారు. సుమారు లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి ఇప్పుడు పంట పూర్తిగా నేలపాలు కావడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. పంటలతో నష్టపోయిన రైతుల వివరాలను అధికారుల ద్వారా నివేదిక తీసుకుని ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# 6, 7 తేదీన శ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం మహానంది. పల్లెలో ఈనెల 6వ తారీఖున శ్రీ అభయాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 6 తారీఖున ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణము రాత్రికి స్వామివారి గ్రామ ఉత్సవము జరుగును అదేవిధంగా 7 తారీఖున మధ్యాహ్నం బండలాగుడు పోటీలు మొ దటి బహుమతి రూ.6,0016లు మన్యం మల్లికార్జున రెడ్డి మా మిళ్ళపల్లి గ్రామ వాసి ప్రధానం చేశారు. రెండో బహుమతి రూ. 4,0016లు, మూడో బహుమతి రూ.3,0016 లు, 4వ బహుమతి రూ. 2,0016లు, ఐదవ బహుమతి రూ. 1,0016లు ఉన్నాయన్నారు.

# విద్యతోనే భవిష్యత్తు..

**బాలికల విద్యాభివృద్ధికి - కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా**



**వల్లూరు, మేజర్‌న్యూస్:** బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా అన్నారు, మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో పాఠశాల సిబ్బందితో కలిసి ప్రిన్సిపాల్ నసీం మునిషా వల్లూరు గ్రామంలో తిరిగి కస్తూర్బా పాఠశాలలో బాలికలను చేర్పించండి అంటూ విద్యార్థినుల తల్లిదండ్రులను కోరారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి కస్తూర్బా పాఠశాలలో అన్ని సౌకర్యాలతో విద్యను అందిస్తున్నామన్నారు, మా పాఠశాల నందు బాలికలకు ఉచితంగా ఆధునాతన వసతులతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు, మంచి భోజనం, ఉచిత వసతి, శుభ్రత ఆరోగ్య పరిరక్షణ వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వ సహకారంతో అందుబాటులో ఉన్నాయన్నారు, ఆరవ తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు కస్తూర్బా పాఠశాలలో మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు, ఆన్లైన్లో అడ్మిషన్ల నమోదు కోసం తక్కువ కాల వ్యవధి ఉందని వీలైనంత తొందరగా అడ్మిషన్ నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# తడి పొడి చెత్తపై గ్రీన్ అంబాసిడర్లకు ట్రైనింగ్

**చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం**




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో చెత్త నుండి సంపద తయారయ్యే కేంద్రంలో శుక్రవారం మూడవ రోజు తడి పొడి చెత్త నిర్వహణపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమలాపురం మండలానికి చెందిన గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ట్రైనింగ్ లో తడిచెత్త వేరు, పొడిచెత్త వేరు చేయడం ద్వారా పునర్వినియోగానికి ఎలా పంపించాలి పరిశుభ్రత ఎలా పాటించాలి వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు, వాస్తవికంగా చెత్తను పర్యావరణ హితం గల సంపదగా మార్చే విధానాలను వివరించారు, పర్యావరణ పరిరక్షణకు గ్రామస్థాయి నుంచి అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ చెత్తను సరిగ్గా వేరు చేయడం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండే అవకాశముందని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో కమలాపురం ఎంపీడీవో, ఈవో పిఆర్‌డి, వల్లూరు పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు,.

# కమలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా సిరిగిరెడ్డి రాఘవరెడ్డి నియామకం



**కమలాపురం మేజర్‌న్యూస్:** కమలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కమలాపురం మండల పరిధిలోని బయనపల్లె గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి రాఘవరెడ్డి నీ కమలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్గ ఎంపిక చేసినట్లు టిడిపి రాష్ట్ర కమిటీ నుంచి ఆదేశాలు వచ్చాయి ఈయన గతంలో కాంగ్రెస్ పార్టీలో ముసిరెడ్డి వర్గంలో ఉంటూ 2004వ సంవత్సరంలో మొత్తం నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు అప్పటినుంచి పార్టీలో వివిధ హోదాలో పని చేశారు గత 18 సంవత్సరాలుగా టిడిపి మండల అధ్యక్షునిగా పనిచేశారు అదేవిధంగా 2024 ఎన్నికలలో టిడిపి పార్టీ విజయానికి కృషి చేసినందుకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి సహకారంతో ఈ పదవి గురించింది ఈ సందర్భంగా రాఘవరెడ్డి పార్టీ మండల అధ్యక్షునిగా పనిచేసిన సేవలకు నాకు ఈ పదవి వచ్చిందని నన్ను మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి లోకేష్ కు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డికి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డికి జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.

# పేపర్ లీకేజీలో వేంపల్లె వాసిని అదుపులోకి తీసుకున్న పోలీసులు!

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు చెందిన పేపర్ లీకేజీలో వేంపల్లెకు చెందిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇటివల జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షలుకు సంబంధించి గణితం పరీక్ష రోజున కమలాపురం నియోజకవర్గంలోని వల్లూరులో లీకేజీ అయిన పేపర్ వేంపల్లెలోని ఒక ప్రయివేటు పాఠశాలకు పార్వడ్ అయినట్లు తెలిసింది. దీంతో పేపర్ లీకేజ్ కు కారణమైన కమలాపురం పోలీసులు అప్పట్లో 9 మందిని అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేసిన వారిలో 8 మందికి బైయిల్ వచ్చింది. అలాగే పేపర్ లీకేజ్ లో కారణమైన వేంపల్లెకు చెందిన మరో వ్యక్తిని కూడ శుక్రవారం కమలాపురం పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. అరెస్టు చేసిన వ్యక్తిని కమలాపురం పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# ఎరువుల డీలర్లకు సమీక్షా సమావేశం

**వ్యవసాయ సహాయ సంచాలకులు,ఏవి నరసింహారెడ్డి**




**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని వల్లూరు,ఎర్రగుంట్ల, కమలాపురం, వీరాపునాయునిపల్లి మండలాల ఎరువులు,విత్తనాల, పురుగుమందుల డీలర్లకు శుక్రవారం సహాయ వ్యవసాయ సంచాలకులు, కమలాపురం ఏవీ నరసింహారెడ్డి డీలర్స్ కి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఎరువులు పురుగుమందులు విత్తనాల చట్టం కు లోబడి వ్యాపారం చేయవలసిందిగా డీలర్లకు తెలియజేయడమైనది యూరియా ఎం ఆర్ పి ధర కంటే ఎక్కువగా అమ్మ రాదని తెలిపారు.స్టాక్ రిజిస్టరు, బిల్ బుక్, స్టాక్ బోర్డు అందరూ తప్పనిసరిగా షాప్ నందు ఉంచుకోవాలి. అలాగే స్టాక్ రిజిస్టర్ కు ఎరువుల నిల్వలకు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలి. పురుగు మందుల డీలర్లు కు ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన పురుగుమందులు మాత్రమే అమ్మాలని సూచించారు.అలాగే నిషేధించబడిన పురుగుమందులు అమ్మరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎం సరస్వతి సాయిజ్యోతి, శ్యాంబాబు మరియు కమలాపురం ఎర్రగుంట్ల వల్లూరు వీరాపునాయినిపల్లె,మండలాల డీలర్లు పాల్గొనడం జరిగినది

# కమలాపురం ఎస్.ఐ.గా విద్యాసాగర్ బాధ్యతలు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం ఎస్సైగా విద్యాసాగర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రతాప్ రెడ్డి కొండాపురంకు బదిలీ అయ్యారు. కొండాపురం నుంచి విద్యాసాగర్ కమలాపురంకు ట్రాన్ఫర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కమలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపిన ఎటువంటి అసాంఘికగా కార్యక్రమాలు పేకాట మట్కా జూదం గంజా లాంటి కార్యక్రమాలలో పాల్గొన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటానని అంతేకాకుండా మీ పరిధిలో జరిగే ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన కమలాపురం ఎస్ఐ దృష్టికి తీసుకురావాలని 9121100532 లేదా 109 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అలాంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు తమకు సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు లా అండ్ ఆర్డర్ సమస్యలకు అడ్డువస్తే ఎంత వారినైనా సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమలాపురం మండలం అన్ని విధాల ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉంచాలన్నదే తమ ఉద్దేశమని ఆయన తెలిపారు అనంతరం కార్యాలయ సిబ్బందితోపాటు టిడిపి జిల్లా ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా, మండల టిడిపి నాయకులు ఆయనకు పుష్పగుచ్చమిచ్చే స్వాగతం పలికారు.



# శ్రీ త్రిపుర సుందరి దేవి వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ,మేజర్ న్యూస్: స్థానిక దొరసాని పల్లె గ్రామంలో నాయకులు చెంద్రాయుడు ఏర్పాటు చేసిన శ్రీ త్రిపుర సుందరి దేవి వాటర్ ప్లాంట్ ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దొరసాని పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, చౌటపల్లె లక్ష్మిరెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డి, అరవ మునివర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఏఎల్ నిర్వహిస్తున్న జూ॥సివిల్ జడ్జి మోడల్ పరీక్షకు హాజరుకండి

## కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి పిలుపు



కడప సిటీ మేజర్ న్యూస్ కడప బార్ అసోసియేషన్ హాల్ నందు శనివారం ఉదయం 11 గం.నుంచి మధ్యాహ్నం 2 గం. వరకు భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యం లో జరుగుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షకు యువ న్యాయవాదులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కడప బార్ సోసియేషన్ అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రవదన పిలుపు ఇచ్చారు. శుక్రవారం వారు బార్ అసోసియేషన్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న జరగబోతున్న జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షకు ముందుగా జరగబోతున్న ఐఏఎల్ మోడల్ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుం దని వారు అన్నారు. శనివారం ఉదయం 10:15 నిమిషాలకే బార్ అసోసియేషన్ హాలు వద్దకు పరీక్ష రాయదలుచుకున్నవారు చేరుకోవాలని 11 గంటలకు ఖచ్చితంగా మోడల్ పరీక్ష ప్రారంభమవు తుందని, ప్రతి ఒక్కరూ ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని ఐ ఏ ఎల్ జిల్లా నాయకులు సి. సుబ్ర హ్మణ్య, టీ. ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప బార్ ఉపాధ్యక్షులు ఉమాదేవి, ట్రెజరర్ సురేష్, స్పోర్ట్స్ సెక్రటరీ చిన్నయ్య పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకలకుంట పంచాయతీలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయం వద్ద నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి నిర్మాణ పూజ నిర్వహించిన ఈ నూతన ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు, బ్రహ్మంగారిమఠం తెదేపా మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, వైసిపి నేత కూనపులి రాజశేఖర్ నాయుడు, రామాంజనేయులు, పెరుగు వీరయ్య, వెంకటేష్, గంగన్న, ఓబయ్య, గంగి నాయుడు, బుజ్జి, వెంకటసుబ్బయ్య, పెరుగు నాగేంద్ర, చక్రపాణి నాయుడు, చంద్ర, పుట్టాల శివ యాదవ్, ఓవిల్లా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడి గుండంలో వేంపల్లి గ్రామ పంచాయతీ

## ఎమ్మెల్యే జగన్ పట్టించుకోడు, ప్రభుత్వం పట్టించుకోదు

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి





వేంపల్లె, మేజర్ న్యూస్: మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం లో వున్న వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సమస్యల సుడిగుండం లో కొట్టుమిట్టాడు తోందని,మురికి కూపంగా తయారయింది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది సమస్యలను, పంచాయతీ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గత మార్చి నెల 5వ తేదీన అప్పటి ఈవో ను అక్ర మాలు జరిగాయని సస్పెండ్ చేశారు. ఈఓఆర్‌డిలని బదిలీ చేశారు. అట్లూరు ఈఓఆర్‌డి శివప్రసాద్‌ను ఇన్చార్జిగా వేసినా ఆయన చేరలేదు. ఇక్కడికి ఈవో గా ఎవ్వరు రావాలన్నా అవినీతి ఆరోపణలు,రాజకీయ జోక్యం తో భయపడి పోతున్నారు. తెనాలి రామకృష్ణుడు,పిల్లి కథ లాగా తయారయింది. పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి 5 నెలలుగా జీతాలు లేవు. పారిశుధ్యం అధ్వాన్నం అయింది. మురికి నీటి కాలువలు చెత్తా చెదారం తో నిండిపోయాయి.మురికి నీరు రోడ్ల మీద ప్రవహిస్తూ వుంది. పందులు,దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్,అతిసార వ్యాధులు విజృంభించాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయి. త్రాగునీటి సమస్య జటిలమయింది.ఇంటి పన్ను, నీటి పన్ను రాబట్టడం లేదు. మార్చి 31 కి మార్కెట్ వేలం గడువు ముగిసింది.ఇఓ లేని కారణంగా టెండర్ నిలిచి పోయింది. నియోజక వర్గ ఎమ్మెల్యే జగన్ కు ప్రతిపక్ష నాయకుని హొదా తప్ప నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదు. స్థానిక అధికార కూటమి నాయకులు పట్టించుకోవడం లేదు. జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వుంది అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈవో, ఈఓఆర్‌డి లను నియమించాలని,సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలని, పారిశుధ్యం పై, త్రాగి నీటి సమస్య పై తక్షణం దృష్టి సారించాలని జిల్లా అధికార యంత్రాంగం కు, అధికార పార్టీ నాయకులకు తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, రామాంజనేయ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి నాథ్, నాగరాజు, రమణ, వినయ్, మదార్,చందు, గంగోజీ, గంగ రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# టాక్ ది బుక్‌లో డాక్టర్ చింతకుంట శివారెడ్డికి చోటు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న 'టాక్ ది బుక్' 207 అంతర్జాల కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సహాయ పరిశోధకులు గా పనిచేస్తున్న డా.చింతకుంట శివారెడ్డి చోటు దక్కింది. తిరుపతిలోని ఆర్.సి.కృష్ణస్వామి రాజు రచించిన 'మీది తెనాలె మాది తెనాలె' పుస్తకాన్ని ఈ కార్యక్రమంలో శివారెడ్డి పరిచయం చేశారు. పుస్తక రచన వెనుక నేపథ్యం, రచనలోని విశిష్టత, ఆధునిక సమాజానికి రచన ఉపయోగం లాంటి పలు అంశాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయ బాధ్య ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు, కుల సచివులు ఆచార్య పి.పద్మ, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సిబ్బంది అభినందించారు.

# రైతుల సమన్వయంతోనే భూ రీసర్వే

## డిప్యూటీ తహశీల్దార్ మనోహర్ రెడ్డి




రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రతి రైతు ఆమోదంతోనే భూముల వివరాలను రీ సర్వేలో పొందుపరచడం జరుగుతుందని ఈ సర్వేలో ఎలాంటి సందేహాలు ఉన్న తెలియజేసుకోవచ్చునని రాజు పాళెం మండల డిప్యూటీ తహశీల్దార్ జె. మనోహర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం అర్కట వేముల లోని గ్రామ సచివాలయంలో రైతులకు భూముల రీ సర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ గ్రామ సభలో డిప్యూటీ తాహశీల్దార్ మాట్లాడుతూ సాంకేతిక ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా రికార్డులను ఆధునికరిస్తూ ప్రతి భూ యజమానికి రీసర్వేలో న్యాయం చేయడం జరుగుతుందన్నారు రెవిన్యూ రికార్డులలో పేరు భూముల సర్వే నెంబర్లు విస్తీర్ణం భూ యజ మానులు సరిచూసుకోవాలన్నారు ఏవైనా తేడాలు ఉంటే రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ మండల సర్వే యార్ కు తెలపాలన్నారు భూమి కలిగిన ప్రతి రైతు పేరు మొబైల్ ఆధార్ నెంబర్ ను అందిస్తే తద్వారా రీసర్వే సమాచారం సర్వే సిబ్బంది ద్వారా పొందేందుకు వీలవుతుం దన్నారు ఈభూరీ సర్వే ద్వారా ఖచ్చితమైన కొలతలు స్పష్టమైన విస్తీర్ణంతో భూముల రికార్డులను తయారు చేయడం జరుగుతుంద న్నారు భూ రీసర్వేపై రైతులకు పూర్తిగా అవగాహన కలిగించి అనం తరం ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో భూరీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సతీష్ కుమార్ మండల సర్వే అధికారి విజయ భాస్కర్ ఆర్ఐ హుస్సేన్ రెడ్డి గ్రామపంచాయతి కార్యదర్శి చెంద్రా యుడు గ్రామ రెవెన్యూ అధికారులు మహమ్మద్ రఫీ అశోక్ కుమార్ ఎల్లారెడ్డి కృష్ణమూర్తి గ్రామ సర్వేయర్ శివకుమార్ రైతులు పాల్గొన్నారు

# మా గ్రామంలో 5వ తరగతి వరకు కొనసాగించాలి

## ఎంఈఓకు వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మం గారి మఠం మండలం సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని నరసన్నపల్లె గ్రామస్తులు శుక్రవారంఎంఈఓ-2 ను కలిసి నరసన్న పల్లె గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు కొనసాగించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా గ్రామంలో స్కూల్ ఏర్పడినప్పటి నుండి ఐదవ తరగతి వరకు కొనసాగిస్తూ ఉన్నారని అయితే గత ప్రభుత్వంలో మూడు, నాలుగు,ఐదు తరగతులను ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న హై స్కూల్ కు మార్చడంతో చిన్నపిల్లలు, వికలాంగుల పిల్లలు చాలా ఇబ్బందులకు గురయ్యారని ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని గతంలో పలుమార్లు నిరసన కార్యక్రమాలు తెలియజేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వంలో నూతన విద్య విధానంలో భాగంగా విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలను ఆదర్శ పాఠశాలకు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మా గ్రామంలో గతంలో ఉన్న మాదిరిగా ఐదవ తరగతి వరకు కొనసాగించాలని గ్రామం జనాభా ఎక్కువగా ఉండటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, ఒకప్పుడు 150 పైబడి విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల ఐదో తరగతి వరకు కొనసాగిస్తే ఒకటిన్నర కిలోమీటర్ నడిచి వెళ్లే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుం దని, పాఠశాల సమీపంలోని గ్రామాలైన శ్రీరామ నగర్, గంగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు కూడా పాఠశాలలో చేరి విద్యాభ్యాసం కొనసాగించే అవకాశం ఉందని వారికి తగిన సదు పాయాలు కల్పిస్తూ పాఠశాలలో ఐదవ తరగతి వరకు కొనసాగించా లని విన్నవించారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే పట్టా సుధాకర్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్క రించాలని,ఈ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని వేడు కున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెంద్రాయుడు, గంగయ్య, ఓబులేసు,చలపతి, నారాయణ యాదవ్, డి సుబ్బయ్య యాదవ్, జయరాం,బాల గురవయ్య, రామయ్య, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు. సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఎంఈఓ తెలిపారు.

# శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ రామచంద్రా చార్యులు, పాలకమండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణ, మండపారాధన సాయంత్రం దీక్షాహోమములు దేవస్థానం వారి ఆధ్వర్యంలో, అదివారం మిధున, అభిజిత్ లగ్నం నందు శ్రీ అభయవరద శ్రీ సీతా రామచంద్రస్వామి వారి దివ్య కళ్యాణము శ్రీ రాజరాజేశ్వరి ఉత్సవకమిటి (దసరా) వారిచే, సోమవారం శ్రీ స్వామివారి దివ్య పట్టాభిషేక మహోత్సవం ఆలయ ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి, ధర్మపత్ని శ్యామల చేతుల మీదుగా జరుగుతుందని వివరించారు. కావున భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# నవీన టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలి

## ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రారెడ్డి



కడప మేజర్ న్యూస్ స్థానిక కడవ పట్టణం, ఆక్కాయపల్లె, సాయిబాబా పాఠశాల యందు శుక్రవారం ఘనంగా "స్కిల్ కార్నివల్" వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపాధ్యా య ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ విద్యార్థులను వారి అభిరుచులకు తగ్గట్టుగా పెంచాలని తెలిపారు. చిన్నప్పటి నుండి విద్యార్థులలో సమయభావన, విలువలు, పెంపొందించేటట్టుగా ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులందరూ "అబ్దుల్ కలామ్ చెప్పినట్టుగా కలలు కని, వాటిని సాకారం చేసుకోవాలని" తెలిపారు. ఇప్పుడు పెరుగుతున్న టెక్నాలజీ సంధర్భముగా దానికి అనుగుణముగా విద్యార్థుల ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని తెలిపారు. గత 33 సం॥రాలుగా సాయిబాబా విద్యాసంస్థలు ప్రథను స్థానము లో నిలుపుటకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. సాయిబాబా విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ యం.వి. సాయిసుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నవీన టెక్నాలజీకి అనుగుణము గా తమ విద్యాసంస్థల యందు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని, అలాగే ప్రతి సంవత్సరం కూడా "ఎస్.ఎస్.సి" యందు "రాష్ట్ర స్థాయి ర్యాంకులతో అద్భుత ఫలితాలను" సాధిస్తున్నా మని, దాని అంతటికి సహకరిస్తున్న తల్లిదండ్రు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ రోజు కారోజు విద్యా విధానంలో టెక్నాలజీ పరంగా విద్యార్థుల ను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. తదనంతరం మరో అతిథి పాఠశాల సిఈఓ స్థానిక కార్పొరేటర్ ఎం.వి. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచి బాంధవ్యాలను గురించి. అందరికీ సహకారం అందించడం గురించి పిల్లలకు తెలియజేయాలని దానివల్ల విద్యార్థులతో సమిష్టిగా అభివృద్ధి చెందడంలో వీలవుతుందని తల్లిదండ్రులను కోరారు. తదనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రామచంద్ర రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బరాయుడు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# భావన టౌన్షిప్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

## అధికారులు దీనిపై స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం మరింత ఉధృతం చేస్తాం

### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

కడప మేజర్ న్యూస్ ప్రభుత్వ భూములలో వెలసిన భావన టౌన్షిప్‌ను తక్షణమే కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాం డ్ చేశారు. శుక్రవారం కడప కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమాన్ని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకొమ్మ దిన్నె మూలవంక 692/1ఏ, 1,బి,2, 718/2, 719/1,3, 720/1,2, మొదలైన సర్వే నెంబర్లలో 500 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను ఆనాటి పాలకులు, ప్రభుత్వ అధికా రులు ఇద్దరు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆదాయాన్ని అక్రమంగా కొల్ల కొట్టారని ఆయన ఆరోపించారు. దీనిపై రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ, టిడిపి, సిపిఐ, కాంగ్రెస్, తదితర పార్టీలతో ఐక్య ఉద్యమాలు నిర్వహించామని, గత మూడు సంవత్సరాల నుండి మండల తాసిల్దార్ మొదలుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు అన్ని తరగతుల అధికారు లకు, ప్రజాప్రతినిధులకు, భావన టౌన్షిప్ అక్రమాల పైన 400 పేజీల ఆధారాలతో కూడిన పుస్తకాన్ని వారికి అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన




తర్వాత ఆ భూములను స్వాధీనం చేసుకుంటుందని ఎదురు చూశా మని, నేడు ఆ భూమిపై సర్వే కూడా పూర్తి చేశారని, అందులో ప్రభు త్వ స్థలాలు ఉన్నాయని వాటిని ఆక్రమించుకున్నారని, అధికారులు తేల్చి చెప్పారన్నారు. అక్రమానికి గురైన ప్రభుత్వ భూముల ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ధర్నా నిర్వహించామని, అధికారులు వెంటనే దీనిపై స్పందించాలని లేని పక్షాన ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఇదే ప్రాంతం నందు రిలేనిరాహార దీక్షలు చేపడతామని ఆయన తెలిపారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం





జమ్మలమడుగు మేజర్ న్యూస్ :మండలం గూడెం చెరువు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2025 26 విద్యాసంవత్స రానికి గాను ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం 7 8 9 తరగతిలో మిగిలిపోయిన సీట్లు సంబంధించి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ ప్రణీత శు క్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. అనాధలు, బడి బయట ఉన్న పిల్లలు, బడి మానేసిన వారు, పేద విద్యార్థులు,ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, బిపిఎల్ కుటుంబాలకు చెందిన బాలికలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. వెబ్సైట్లో విద్యార్థినులు దరఖాస్తు చేసుకుంటే వారి మొబైల్ కు సెలెక్ట్ అయిన వారికి మెసేజ్ వస్తుంది అన్నారు.విద్యార్థుల,వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు పాస్పోర్ట్ సైజు ఫోటో దరఖాస్తు చేసుకోవటానికి అవసరమని తెలిపారు. మార్చి 22 నుంచి మే 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# పదోన్నతుల కోసం అభ్యంతరా లను తెలిపాలి

కడప (మేజర్ న్యూస్) వైయస్ఆర్కడప జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, కడప మునిసిపాలిటీ, ప్రొద్దుటూరు పరిదిలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు, తత్సమాన కేటగిరీల నుండి పాఠశాల సహా యకులుగా,తత్సమాన కేటగిరీల నుండి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కొరకు సీనియారిటి జాబితా (ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ ఆధారంగా) సబ్జెక్టుల వారీగా జిల్లా విద్యాశాఖాదికారి, కడప వారి అంతర్జాలం www.ka dapades.in నందు పొందు పరచడమైందని డీఈవో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సదరు సీనియారిటీ జాబితా నందు ఏవైనా అభ్యంత రాలు ఉంటే తేది. 05 నుండి 11 తేదీ వరకు (పని దినాల్లో సాయంత్రం 05.00 గంటల లోపు వ్రాత పూర్వకముగా సరైన ఆధారాలతో జిల్లా విద్యాశాఖా ధికారి కార్యాలయం , కడప నందు సంప్రదిం చాలని సూచించారు

# నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ



వేంపల్లె, మేజర్ న్యూస్: విశాలాంధ్ర విలేకరి అమర్నాథరెడ్డి తండ్రి కరిమిరెడ్డి నారాయణ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో శు క్రవారం వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రామచంద్రారెడ్డి, మధురెడ్డి, మస్తాన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నాయకులు ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదు

కడప - మేజర్ న్యూస్ కమ్యూనిస్టు నాయకులు ఎవరు అక్రమాలకు పాల్పడలేదని సీపీఎం పూర్వపు జిల్లా కార్యదర్శి బి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నిజంగా కమ్యూనిస్టు పార్టీలో ఎవరైనా మాజీలు గాని ప్రస్తుత నాయకులు గాని అక్రమాలకు, అవినీతి పనులు ఒడిగట్టి ఉంటే ఆధారాలతో సహా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చని తెలిపారు. కాగా, భగత్ సింగ్ నగర్ స్థలం పి పద్మమ్మ అయినా నా భార్య పేరు మీద డి ఫారం ఉన్నది వాస్తవమని తెలిపారు. వాస్తవానికి భగత్ సింగ్ నగర్ లో ఇప్పటికే గంగమ్మ గుడి, శివాలయం, రామాలయం, బ్రహ్మంగారి గుడి, మసీదులు ఉన్నాయని, భగత్ సింగ్ నగర్ లో మరో గుడి పేరుతో స్థలంను కాజేయడానికి కొందరు సంఘవిద్రోహులు గొడవలు సృష్టించి పబ్బం గడుపుకోవడానికి చేసే ప్రయత్నంగా నారాయణ పేర్కొన్నారు. ఒక పక్క స్కూల్ మరొక పక్క ఇల్లు ఉన్న స్థలంలో గుడి నిర్మాణం పేరుతో స్థలం కాజేయాలనుకోవడం దుర్మార్గపు ఆలోచనలని నారాయణ పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ ఇలా కొందరు ఉద్యమాలకు నష్టం కలిగించే వారు ఏ రోజుకైనా మూల్యం తప్పక చెల్లించుకోవాల్సి వస్తుందని కూడా ప్రకటనలో తెలియజేశారు.

# లైంగిక వేధింపులకు పాల్పడిన పెంచలయ్యపై పోక్సోయాక్ట్ కేసు నమోదు చేయాలి

## ఏవిఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : డివైఎఫ్ఐ



బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ పట్టణంలోని ఏవిఆర్ స్కూల్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య ఆరో తరగతి విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడిన పెంచలయ్యపై ఫోక్స్ యాక్ట్ అతను పై నమోదు చేయాలని అలాగే ఏవిఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏవిఆర్ స్కూల్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... మొన్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన మరువక ముందే ఇప్పుడు ఏవిఆర్ స్కూల్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ ఆరో తరగతి చదువుతున్న విద్యార్థినిలపై అసభ్య ప్రవర్తన గురి చేయడం దారుణమైన విషయం అన్నారు విద్యాశాఖ అధికారులు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రైవేట్ పాఠశాలలో నిత్యం ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు ఏ వి ఆర్ స్కూల్ లో ఇటువంటి సంఘటన జరిగిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు ప్రైవేట్ పాఠశాలలో వరసగా జరుగుతున్న సంఘటనలపై ఉన్నత అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని స్కూల్లో విద్యార్థులపై లైంగికంగా అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను తొలగించడమే కాకుండా మరో మారు ఇటువంటి సంఘటన జరగకుండా ఉండాలంటే తక్షణమే స్కూల్ గుర్తింపును రద్దు చేస్తే తప్ప ఇటువంటి సంఘటనలో జరగకుండా ఆగే అవకాశం ఉంటుందన్నారు క్వాలిఫికేషన్ లేనటువంటి ప్రైవేట్ ఉపాధ్యాయులను టీచర్స్ గా తీసుకునే ముందు వారి ప్రవర్తన నడవడికను బట్టి క్వాలిఫికేషన్ బట్టి తీసుకోకుండా తక్కువ జీతాలు ఇచ్చి ఇలాంటి వారిని ఉపాధ్యాయులుగా చేర్చుకోవడం జరుగుతుందని కాబట్టి ముందుగా స్కూలు గుర్తింపును రద్దు చేస్తే ఇటువంటి సంఘటనలో జరగడానికి భయపడతారన్నారు తక్షణమే విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలేను అరెస్టు చేసి అతనిపై పోక్సో చట్టం కింద కేసులో నమోదు చేయాలని ఇటువంటి స్టాఫ్ ని ఏర్పాటు చేసుకున్నటువంటి ఏవిఆర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సంఘటనలపై జిల్లా ఉన్నతాధికారులు పాఠశాల గుర్తింపులు రద్దు చేయకపోతే డివైఎఫ్ఐ యువజన సంఘం మిగతా సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్ ,బద్వేల్ అధ్యక్ష కార్యదర్శులు ముడమాల ఓబుల్ రెడ్డి , ఉప్పలూరు బాల గురయ్యా, పట్టణ నాయకులు శ్రీనివాసులు, షఫీ ,మా భాష తదితరులు పాల్గొన్నారు.



# రెండవ చలివేంద్రము ప్రారంభం

పులివెందుల మేజర్ న్యూస్ మానవత స్వచ్ఛంద సంస్థ పులివెందుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆపిల్ మెడికల్ స్టోర్ వారి సౌజన్యంతో ఆపిల్ మెడికల్ స్టోర్ వద్ద మానవత డైరెక్టర్ డి సదాశివరెడ్డి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రెండవ చలివేంద్రమును ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మెడికల్ స్టోర్ యజమాని గంగాధర మానవత చైర్మన్ డివి కొండారెడ్డి కోశాధికారి బి హరిచంద్ర రెడ్డి ఈసీ మెంబర్ పి రాజేశ్వరరెడ్డి మానవత సభ్యులు బి శివ రామిరెడ్డి మరియు కె.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ తేదీ నుండి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం

## కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత

సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ వైయస్ రాజారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చని ఈ విద్యా సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఆధ్వర్యంలో సిబిఎస్ఈ సిలబస్ లో విద్య బోధన ఉంటుందని కళాశాలలో ఉన్న గ్రూపులు ఎంపీసీ,బైపీసీ,సిఈసి తెలుగు ఇంగ్లీష్ మీడియం,ఎం.బైపీసీ ఇంగ్లీష్ మీడియం,హెచ్ఇసి తెలుగు మీడియం గ్రూపులు ఉన్నాయని పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు వారి యొక్క స్టడీ సర్టిఫికెట్ మరియు టిసి తీసుకొని వచ్చి కళాశాల నందు అడ్మిషన్లు పొందాలని కోరారు.



# ప్రాణదాత సేవా సమితి సేవలు ప్రశంసనీయం

## త్రీ టౌన్ సిఐ గోవిందరెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రాణదాత సేవా సమితి సేవలు ప్రశంసనీయమని త్రీ టౌన్ సిఐ గోవిందరెడ్డి కొనియాడారు. శుక్రవారం యం.వి. రమణారెడ్డి 82 పుట్టినరోజు సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులో ప్రాణ దాత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడో పట్టణ సిఐ గోవిందరెడ్డి పాల్గొన్నారు. సిఐ మాట్లాడుతూ ప్రాణదాత సేవా సమితి వారు అన్నదానం, నిరాశ్రయులకు పాదరక్షలు, 10వ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలిచారని, వారి కార్యక్రమంలో తనకు అవకాశం కల్పించడం ఆనందకరమన్నారు. అనంతరం ప్రాణదా సేవ సమితి అధ్యక్షుడు సునీల్ కుమార్ దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవి. రమణారెడ్డి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం తమ ద్వారా కార్యక్రమం నిర్వహించడం సంతోషతరమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు మల్లెల రాజారాం రెడ్డి, మల్లెల ఝాన్సీ రాణి, వారి కుటుంబ సభ్యులు మరియు ప్రాణదాత సేవా సమితి సభ్యులు లాయర్ సుమంత్, ఈశ్వర్ రెడ్డి, కొర్రపాడు వేణు, రాజు పాల్గొన్నారు.

# వేంపల్లెలో 30 యాక్ట్ అమలు : ఎస్ఐ



వేంపల్లె, మేజర్ న్యూస్: పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ ఆదేశాల మేరకు వేంపల్లె పట్టణంలో 30 యాక్ట్ అమలు చేస్తున్నట్లు వేంపల్లి ఎస్ఐ రంగారావు తెలిపారు. పోలీస్ చట్టం 1861 ప్రకారం ఏప్రిల్ నెల 30వ తేది వరకు సెక్షన్ 30యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్ఐ రంగారావు తెలిపారు. ఏ విధమైన సమా వేశాలు, ప్రదర్శనలు, బహిరంగ సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రజల ప్రాణాలకుప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆదేశించారు. బహిరంగ సమావేశాలు లేదా ప్రదర్శనలు నిర్వహిం చాలనుకుంటే ముందుగా పోలీసు వారి అనుమతి తీసుకోవా లని సూచించారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రంగారావు తెలిపారు.

# రామస్వామి దేవాలయంపై పిడుగుపడి ధ్వంసమైన ధ్వజ స్తంభం

## తప్పినభారీ ప్రమాదం ఊపిరి పీల్చుకున్న ప్రజలు

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీ కొండపేట గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షం సందర్భంగా రామస్వామి దేవాలయం పై పిడుగు పడటంతో దేవాలయ ప్రాంగణ ములో ఉన్న ధ్వజ స్తంభం ధ్వంసం అయి ముక్కలుగా విరిగి పడిందని గ్రామ ప్రజలు అవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు దేవాలయం పైన గాని పడి ఉంటే ఎంతో భారీగా నష్టం జరిగేదని ధ్వజ స్థంభం మాత్రమే కావడం వల్ల భారీ నష్టం వాటిల్లలేదని దీంతో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అందరం ఊపిరి పీల్చుకున్నమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.



# విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే సహించం : ఎఐఎస్ఎ

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ ఎవిఆర్. లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులుచేసిన వారిపై పోక్సో కేసు నమోదు చెయ్యాలి. విద్యార్థుల మాన,ప్రాణాలతో చెలగాటమాడుతూ చిన్నారి విద్యార్తినిల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కీచకులపై తక్షణమే పోక్సో కేసులు నమోదు చేసి ఈ సంఘటనలకు కేంద్ర బిందువులుగా మారిన ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు బండి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం తమ సంఘ నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, బద్వేల్ ప్రాంతంలోని ప్రైవేట్ విద్యాసంస్థలలోని సిబ్బంది తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్న విషయాలు రోజుకు ఒకటి చొప్పున వెలుగులోకి వస్తున్నాయని ఈ విషయాలను గమనించిన తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొన్నదని తక్షణమే విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులపై తక్షణమే ఫోక్సొ కేసులు నమోదు చేసి ఆ పాఠశాలల గుర్తింపును రద్దుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యావ్యవస్థ పట్ల నమ్మకం కలిగేలా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బద్వేల్ పట్టణంలో మొన్న లిటిల్ ఫ్లవర్ స్కూల్, నేడు ఏవిఆర్ స్కూల్ సంఘటన మరి రేపు ఏ స్కూలో అనేలా వరుస సంఘటనలు జరగడం చూస్తుంటే ఇది విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపమా? లేక ప్రైవేట్ విద్యాసంస్థల బరితెగింపా అనేలా ఉన్నదని తక్షణమే ఆయా విద్యాసంస్థల గుర్తింపు లను రద్దుచేసి విద్యాశాఖ అధికారులు నిజాయితీని నిరూపిం చుకోవాలని లేని పక్షంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చెప్పడతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో.. బద్వేలు నియోజకవర్గ నాయకులు. శంకర్.. బద్వేల్ పట్టణ నాయకులు.. బన్నీ. షాలేం.. అంజి.. జేమ్స్. లు పాల్గొన్నారు...



# ప్రాధాన్యతా రంగాల లక్ష్యాలు సాధించాలి

## ప్రైమరీ సెక్టార్ల అధికారులను ఆదేశించిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి.. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించాల్సిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...వ్యవసాయ శాఖకు సంబంధించి.. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో డివిజన్ల వారీగా టార్గెట్లు కేటాయించి.. సాగుబడి విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు.. అధిక దిగుబడులను సాధించేలా.. యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రధానంగా విత్తనాల ఉత్పత్తి , పంటల మార్పులు, మైక్రో న్యూట్రియన్స్ పై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగుబడిని పెంపొందించాలని.. ఆ దిశగా రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తూ మండలం,గ్రామాల వారీగా ఆయా ప్రాంతాల్లో పండ్లు, పూలు సాగుకు అనుకూలమైన తోటల పెంపకాన్ని చేపట్టేలా రైతులకు అవగాహన పెంచాలన్నారు. మార్కెట్ లక్ష్యాలకు అనుగుణంగా చీని, అరటి పంటల కొత్త రకాలను ప్రోత్సహిస్తూ సాగు చేసే విధంగా రైతులను సిద్ధం చేయాలన్నారు. మండలాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించేలా రైతుల్లో అవగాహన పెంచాన్నారు. ఎపిఎంఐపీ ద్వారా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మత్స్య శాఖకు సంబంధించి.. జిల్లాలోని అన్ని రిజర్వా యర్లు, నీటి వనరు ఉన్న ప్రాంతాల్లో చేపల ఉత్పత్తిని పెంపొందించాలన్నారు. ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు ఆయా రంగాలలో నిర్దేశించిన లక్ష్యాలను యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టం పై రిపోర్ట్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారదా, ఉద్యాన శాఖ జిల్లా అధికారిని సుభాషిని, ఏపీఎంఐపి పీడీ వెంకటేశ్వర రెడ్డి, మార్కెటింగ్ శాఖ, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప సిటీ మేజర్ న్యూస్ కడప నగరంలోని ఆదిత్య కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన వివేకానంద ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి గారు పాల్గొ ఉన్నారు సందర్భంగా మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ డే జరుపుకోవడం చాలా అభినందనీయమని విద్యార్థుల మంచి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని కాలేజీ యాజమాన్యం కృషి చేస్తున్నదని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అప్పుడే కళాశాల యాజమాన్యానికి మంచి పేరు వస్తుందని ఆమె అన్నారు. ఉన్నత ఉద్యోగాల స్థిరపడి తర్వాత అయినా చదువులు చెప్పే గురువులను మర్చిపోరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, మనోహర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, మధుసూదన రెడ్డి, కాలేజీ యాజమాన్యం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

## ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని యోగి వేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథ్ రెడ్డి అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. భారత ప్రభుత్వంలో అతిచిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి సామాజిక న్యాయం కోసం కృషి చేశారన్నారు. భారత ప్రభుత్వంలో 40, ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు అలంకరించి ఉప ప్రధానిగా కొనసాగారని పేర్కొన్నారు. 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా క్రియాశీలంగా వ్యవహరించా రని, అలానే భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో చేసిన కృషి కీర్తించ తగిలిందన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆహార సంక్షోభాన్ని నివారించడంలో ఆయన పనితీరు అద్వితీయనీయమన్నారు. డా॥ బాబూ జగ్జీవన్ రామ్ పేద, దళిత కుటుంబంలో పుట్టి, దళితుల హక్కుల సాధనలో అవిరళ కృషి చేసిన సంఘ సంస్కర్త, తన పాలనా దక్షతతో ఉప ప్రధానిగా, రక్షణ ఇతర శాఖల మంత్రిగా దేశానికి సేవలు అందిస్తూ ఎన్నో ప్రయోజ నాత్మక కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడు, ఆయన నడి చిన బాట ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్వీ. కృష్ణారావు, ప్రొఫెసర్ నజీర్ అహ్మద్, ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, ప్రజా సంబంధాల విభాగ సంచాల కులు డా.పి.సరిత, డా.శ్రీనివాస గౌడ్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# నీటి సరఫరాపై సమీక్ష

యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణంలో తాగునీటి సరఫరాపై మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషఫణిలు శుక్రవారం కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ ' కమిషనర్ శేష ఫణి లు మాట్లాడుతు వేసవికాలం దృశ్యా మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్య రా కుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రత్యేకంగా కొన్ని వార్డులలో తాగునీటి కొత్త పైపులైను వేశామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడా ల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. కానీ పట్టణంలో అక్రమ కొళాయి నీటి = కనెక్షన్లు చాలా ఉన్నాయని వాటిని క్రమబద్ధీకరణ చేయడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు. కౌన్సిలర్లు అందరూ వారి వార్డులలో ఉన్న తాగునీటి సమస్యలను తెలియజేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. వారి వార్డులలో తాగునీటి సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రకళ, కౌన్సిలర్లు ఎరుకల రెడ్డి, ప్రశాంత్, కో ఆప్షన్ ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, ఏఈలు సంతోష్ కుమార్, మునీశ్వర్ రెడ్డి, ఇన్చార్జ్ ఆర్వో సురేష్ పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లల పై ఇంటింటా సర్వే

చెన్నూరు మేజర్ న్యూస్ : బడి మానేసిన,పాఠశాలకు వెళ్ళని పిల్లలను గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని చిన్నమాచుపల్లి గ్రామంలో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ టి. గురయ్య,ఉపాధ్యాయులు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించినట్లు తెలిపారు.నూతన విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే తల్లితండ్రులకు కలిగే ఉపయోగాలు ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్,బ్యాగ్, బూట్లు,టై, బెల్ట్ తో పాటు పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం గురించి వివరించడమే కాక పిల్లల చదువుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక విధానాలను వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సుందర్ రామిరెడ్డి,సునీత,సిఆర్ యం టి తంగెళ్ళ గురయ్య,స్థానిక నేత భరత్ పాల్గొన్నారు.

# రవాణా పేరుతో సరుకును కాజేసిన ఇరువురు అరెస్టు



గోపవరం మేజర్ న్యూస్ ఈ నెల 2 వ తేదీన సెంచరీ ఫ్యాక్టరీ వారు వారి ఫ్యాక్టరీ లోనుండి నకిలీ పత్రాలు ఇచ్చి ఫైన్ లాజిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ తరపున మోసపూరితముగా వారిని నమ్మించి,నమ్మక ద్రోహముతో సుమారు అయిదు లక్షల రూపాయల విలువగల ప్లయ్ వుడ్ మెటీరియల్ ను లోడు చేసుకుని వెళ్లి వాటిని కలకత్తాకు చేర్చ లేదని ట్రాన్స్పోర్ట్ ఏజెంట్ కాలే శేఖర్ అయిన ఇచ్చిన పిర్యాదు మేరకు బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. గోపవరము మండలము ప్రాజెక్ట్ కాలనీ సమీపములో ఉన్న సెంచరీ ప్లయ్ వుడ్ ఫాక్టరీ నందు ఫైన్ లాజిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ వారిని మోసపూరితముగా నమ్మించి నమ్మక ద్రోహముతో వారికి పైన తెలిపిన ముద్దాయిలు తరచూ వాహనములను సరకు రవాణ కొరకు పంపుచూ అయిన ఆకుల మహేష్ తన స్నేహితుడు అయిన నెల్లూరు టౌన్ కు చెందిన ఇంకొక వ్యక్తి ని తన మినీ లారీ కి డ్రైవర్ గా వేరొక వాహనము నెంబర్ ప్లేట్ పై నకిలీ కొల్లా గంగిరెడ్డి, ప్రొద్దుటూరు నకిలీ పేరు,అడ్రెస్స్ పై నకిలీ డ్రైవింగ్ లైసెన్స్ ,ఆదార్ కార్డ్ , పాన్ కార్డు శివ కుమార్ సహాయముతో తయారు చేసుకుని సరకు రవాణ కొరకు గత నెల 20వ తేది గోపవరం పరిధి లోని సెంచురీ ఫ్యాక్టరీకి పంపి దాని ద్వారా కలకత్తా కు రవాణ చేయుటకు సెంచరీ ఫ్యాక్టరీకి చెందిన సుమారు అయిదు లక్షల రూపాయల విలువ గల ప్లయ్ వుడ్ మెటీరియల్‌ను లోడు చేసుకుని వెళ్లి వాటిని కలకత్తాకు రవాణ చేయకుండా వాటిని అమ్ముకొవాలనే వుద్దేశ్యంతో నెల్లూరు నందు వారికి చెందిన ఒక రూములో దించి వారి ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసినారు. పైన తెలిపిన ముద్దాయిలు నెల్లూరు జిల్లా ముత్తుకూరు పోలీస్ స్టేషన్ పరిదిలో కూడా గత నెల 25 వ తేదీన ఇదేవిదంగా 5 లక్షలు విలువ గల పామ్ ఆయిల్ డబ్బాలను లోడ్ చేసుకొని చేరవలసిన పాయింట్ చేరకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఉండగా ముతుకూరు పోలీస్ వారికి ఫిర్యాదు రాగా గత నెల 31 వ తేది అరెస్ట్ చేసినట్లు విచారణ లో తెలిసింది.దర్యాప్తులో భాగముగా కడప జిల్లా ఎస్పీ ఎగ్ అశోక్‌కుమార్ ఉత్తర్వుల మేరకు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేల్ రూరల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ్, ముద్దాయిలను పీపీ కుంట సమీపంలో అరెస్టు చేసి వారి వద్ద నుండి అయిదు లక్షల రూపాయల విలువగల ప్లయ్ వుడ్ మెటీరియల్ సొత్తును నకిలి రికార్డులు తయారు చేయడానికి ఉపయోగించిన ముద్దాయి శివ కుమార్ యొక్క సెల్ ఫోన్ స్వాధీనం చేసుకునిపై ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్ట్ లో హాజరు పరుచడమైనది.

# త్రీఫేస్ కనెక్షన్ ఇప్పించండి మా దాహం తీర్చండి మహాప్రభో అని గ్రామస్తుల ఆవేదన



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగింది. సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ బదులుగా త్రీ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ అమర్చుటకు కాంట్రాక్టర్ లైన్ లాగి దిమ్మె ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్ సైతం అక్కడ అమర్చి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి సిద్ధపడిన సమయంలో ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ ట్రాన్స్ఫార్మర్ మా స్థలంలో ఉంది ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ పెట్టడానికి వీలు లేదు అంటూ అడ్డుపడడం జరిగింది. ఈ విషయం గురించి స్థానికులు విద్యుత్ శాఖ ఏడి, డిఈ లను ఫోన్లో సంప్రదించగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయు స్థలం ఆర్ అండ్ బి కి సంబంధించిన స్థలమని, కడప నుంచి కాంట్రాక్టర్ వచ్చి ఆ స్థలాన్ని పరిశీలించి ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే ఎవరికి ఎలాంటి నష్టం లేదని కనెక్షన్ ఇవ్వమని ఏఈ గారికి ఆదేశించినట్లు వారు తెలిపారు. అయితే ఏఈ రమేష్ అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా కంప్లైంట్ దారునికి వత్తాసు పలుకుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో రోజుకు నాలుగు ఐదు గంటలు విద్యుత్ అంతరాయం జరుగుతుంది. గురువారం కురిసిన అకాల వర్షాల వలన రాత్రి 8 గంటల నుంచి 19 గంటలు నిరంతరంగా విద్యుత్ లేకపోవడంతో గ్రామస్తులు తాగునీటికి సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ఏఈ గారు స్పందించి త్రీఫేస్ కనెక్షన్ ఇప్పించవలసిందిగా గ్రామస్తులు కోరడం జరిగింది.

# రంగసముద్రం చెరువు ఆక్రమ దారులపై చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ ఆదేశాలు ఉన్నను వెనకడుగు వేస్తున్న ఇరిగేషన్ అధికారులు**

**నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ**



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు సర్వే నెంబర్ 217లో 46 ఎకరాలు 226 లో 135 ఎకరములు 227. లో 41. 916లో 41 ఎకరాలు చెరువును మొత్తం ఆక్రమించుకుని ఉన్నారని, వాటిని తొలగించమని జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, తాసిల్దార్ కు దరఖాస్తు రూపంలో రైతులు, నీటి సంఘం చైర్మన్ అందరు కలిసి ఫిర్యాదు చేసినను ఇంతవరకు చెరువు ఆక్రమణ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెరువులో ఆక్రమంగా దొంగ పట్టాలు చేపించుకున్న వారందరివి రద్దు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాలు పాటించకపోవటమే కాకుండా ఇంతవరకు చెరువు ఆక్రమణను తొలగింపు చర్యలు ఇరిగేషన్ అధికారులు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టి చెరువు ఆక్రములను తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చెరువులు, నీటి నిల్వను ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాలు కురుస్తున్న తరంలో నీటి నిల్వ లేకపోవడం వలన బోర్లకు నీరు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టకపోతే మరల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

# 6న కోనేటికాల వీధిలో జరిగే శ్రీరామ కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే ముత్యాల తలంబ్రాలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 6వ తేదీ ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సం దర్భంగా స్థానిక కోనేటికాల్వ వీధిలోని శ్రీ పట్టాభి రామ స్వామి దేవాలయంలో జరిగే శ్రీరామ కళ్యా ణోత్సవానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చేతుల మీదుగా ముత్యాల తలంబ్రాలు అంది స్తున్నట్లు టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మె ల్యే తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తదితరులు హాజరవు తారని వివరించారు. కాగా ఈ కార్యక్రమానికి శ్రీరాములపేట లోని తమ స్వగృహం నుండి మేళతాళాలతో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చేతుల మీదుగా ముత్యాల తలంబ్రాలు తీసికొని వచ్చి స్వామి వారికి సమర్పిస్తారని తెలి పారు. కావున ప్రజ లందరూ పాల్గొని ఈ కళ్యాణమును తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులపై లైంగిక వేధింపుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలి

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్**




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులపై వరుస లైంగిక వేధింపుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ తెలిపారు. శుక్రవారం రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఒక సంఘటన మరువకముందే మరో సంఘటన జరగడం విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యమేనని వారు విమర్శించారు, మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లనే ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి జీఎస్టీ రూపంలో కాకుండా నామమాత్రపు ఫీజు రిసిప్ట్ ద్వారా లక్షల రూపాయలు ఫీజులు కట్టించుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, విద్యార్థులకు ఎటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా రకరకాల క్లాసులో పేరుతో గోడలకే పరిమితం చేసి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ విద్యా వ్యాపారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఆయా సంబంధిత ఫ్యాకల్టీ విద్యార్థులను ఏదో ఒక సాకుతో దగ్గరకు చేరవేసుకొని వారిని మాటల రూపంతో ఇబ్బందులకు గురి చేస్తూ లైంగికంగా వేధిస్తున్నారని చాలా స్పష్టంగా అర్థమవుతున్నదని వారు తెలియజేశారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు స్పందించి మండల విద్యాశాఖ అధికారి ఎం ఈ ఓ గారిని సస్పెండ్ చేసి విద్యార్థులను వేధింపులకు గురిచేసిన వారిపై పోక్సో కేసు నమోదు చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# సుమారు 900 ఎకరాలలో విద్యాన పంటలు నష్టం

**సుమారు 18 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా**
**అత్యధికంగా కాశినాయన బ్రహ్మంగారిమఠం పరిధిలోని అరటి, బొప్పాయి , వివిధ పంటలు నష్టం.**
**పోరుమామిళ్ల ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసుల రెడ్డి**





పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : గత రాత్రి ఈదరగాలులు, వడగండ్ల వానతో కురిసిన అకాల వర్షాల వలన శ్రీ అవధూత కాశినాయన మండలం, బ్రహ్మంగారిమఠం మండలంలో అరటి లాంటి ఉద్యానపంటలకి చాలా నష్టం జరిగిందని పోరుమామిళ్ల ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మండలంలో దాదాపు 352 మంది రైతులకి చెందిన 900 ఎకరాలలో కోత దశలో ఉన్న అరటి, బొప్పాయి, పంటలకి నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ప్రాథమికంగా అంచనా వేసి నివేదికలు సమర్పించడం జరిగింది అన్నారు. నష్టం అంచనా దాదాపు 18 కోట్లు గా ఉండవచ్చు .తుది నివేదికలు సిద్ధం చెయ్యడానికి క్షేత్ర స్థాయిలో రైతు సేవ కేంద్ర సిబ్బంది తో సామణ్యము చేసుకొని సిద్ధం చెయ్యడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ ఈదురు బాషా**



కడప - మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కడప నగరం ఊటుకూరు లోని పి.రామిరెడ్డి రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ ఈదురు బాషా విద్యార్థినులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్ట్, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కార్యక్రమం లో ఫనర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నూనె గింజలు, చిరుధాన్యాల పంటల సాగు పై రైతులకు శిక్షణ



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని అట్లూరు మండలం కమలకూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం దిన్నెమీదపల్లె ఎస్సి కాలనీ లో నూనె గింజల అభివృద్ధి పథకం జాతీయ ఆహార భద్రతా మిషన్ చిరు ధాన్యాలు,పప్పు దినుసులు, నూనె గింజల పంటల సాగు సాంకేతిక పద్ధతుల పై బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు, ఊటుకూరు కడప ఏరువాక కేంద్రం సమన్వయ కర్త డా. కె అంకయ్య కుమార్ లు పాల్గొని రైతులకు శిక్షణ తరగతులను నిర్వహించారు ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి 50 శాతం సబ్సిడీపై వివిధ రకాల పురుగు, తెగుళ్ల మందులు అవసరమైనవి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు నూనె గింజల పంటల సాగు విత్తనము మొదలు పంటకోత వరకు అన్ని రకాల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు విత్తన శుద్ధి సకాలములో ఏ విధంగా చేయాలో కూడా వివరించారు. సుస్థిర భూసారం, పంట దిగుబడి కొరకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీపై వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రతి రైతు కూడా విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పని సరిగా నమోదు చేసుకుని ఉండాలని పేర్కొన్నారు. రైతులు సమస్యల పరిష్కారం కొరకు రైతు సేవా కేంద్రాన్ని తప్పకుండా సందర్శిస్తూ సమస్యలను పరిష్కరించుకోవాలని అలాగే సూచనలను సలహాలను కూడా తీసుకోవాలన్నారు అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్త తో కలిసి కమలకూరు, పుట్టాయ పల్లె గ్రామాలలో సాగులో ఉన్న పత్తి, పెసర పంటలను పరిశీలించిన అనంతరం రైతులకు రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు పూసిన పసుపు తెలుపు నీలం రంగు పల్లాలను అమర్చాలని సూచించారు వేప గింజల కషాయం తయారుచేసి వాడుకోవడం మంచిదన్నారు పెసరలో పంటలో ఆకు చుట్టూ ఉన్న పురుగు గమనించి నివారణకు ప్రొఫెనోఫాస్ 2 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల వ్యవసాయ అధికారి జి రామకృష్ణయ్య, బద్వేల్ మండల వ్యవసాయ అధికారి కె చంద్రమోహన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ వై ధనుంజయ, గ్రామ సమాఖ్య సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి నాయకులపై కేసు కొట్టివేత

కడప - మేజర్‌న్యూస్ : 2024 ఎన్నికల కోడ్ అమలులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ విగ్రహం ఉంచి, పూలమాలలు వేసి నినాదాలు చేసి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్ తదితరులపై కేసు నమోదు చేశారు. ఈ విషయంపై కోర్టులో ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి సరైన ఆధారాలు లేకపోవడంతో కేసు కొట్టి వేశారని, టిడిపి నాయకుల తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది జి వి ఎస్ మూర్తి శుక్రవారం తెలిపారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## శ్రీ మద్దిమాను గురప్ప స్వామి అన్నదాన సత్రంలో హుండీ చోరీ : ఈవో నరసయ్య



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం శ్రీ మద్దిమాను గురప్ప స్వామి అన్నదాన సత్రంలో గురువారం రాత్రి చోరీ జరిగినట్లు ఈవో నరసయ్య తెలియజేశారు. గురువారం రాత్రి భారీ వర్షం కురవడంతో అక్కడ ఉన్న వాచ్మెన్ రామసుబ్బయ్య ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లు గుర్తించినారు. అన్నదాన సత్రం గేటు తాళం పగలగొట్టి అక్కడున్న హుండీ ని ఆలయం సమీపంలోని ముళ్లపదల్లో పడవేసి వెళ్లారు. విషయం తెలుసుకొన్న ఈవో నరసయ్య శుక్రవారం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ మూర్తికి ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ ప్రాంతాలను పరిశీలించి వివరాలు రాసుకున్నట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకంను ప్రారంభించిన మారెడ్డి జోగిరెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకంను ప్రారంభించిన తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం దాహం తో వున్నవారికి దాహాన్ని తీర్చడం ఒక మంచి పద్ధతి ప్రతి పేదవానికి మరియు త్రాగు నీరు సరిగా అందనటువంటి ప్రతి ప్రాంతానికి వారి దాహాన్ని తీర్చడానికి అమలు చేసిన ఈ పథకం ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుంది అందుకు కారణం రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కావడం అదేవిధంగా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు.ప్రజల కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి,తదితర టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధకారంలో బాలరాజుపల్లె గ్రామము

### గ్రామస్తులతో దురుసుగా మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండల పరిధిలోని చెన్నవరం గ్రామపంచాయతీ లోని బాలరాజుపల్లె గ్రామంలో గురువారం రాత్రి 8 గంటల నుంచి విద్యుత సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ గ్రామంలోని ప్రజలు అంధకారంలో ఉండి పోయారు. గురువారం రాత్రి 8 గంటల నుంచి శుక్రవారం రాత్రి 8 గంటలు దాటినా విద్యుత సరఫరా కాలేదు. దీంతో ఎండవేడిమికి, ఉక్కపోతకు చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.


## ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని బద్వేల్ క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ పి మల్లేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఎకరాల లోపు భూమిని కలిగి ఉన్న చిన్న, సన్న కారు రైతులు ఉద్యాన పంటలు సాగు చేసుకోవడానికి అర్హులన్నారు ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి ఎస్సీ ,ఎస్టీ, చిన్న మరియు సన్న కారు రైతులు మాత్రమే అర్హులన్నారు రైతులకు 5 ఎకరాల్లోపు భూమిని కలిగి ఉండాలని జాబ్ కార్డు బోరు లేదా బావిని కలిగి ఉండి కరెంటు సౌకర్యం ఉండాలన్నారు రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాసుబుక్, వన్ బి, అడంగల్, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు జిరాక్స్ లు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని ఎపీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు రైతులుకు సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి 9000891246 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు

## ప్రజల దాహార్తి తీర్చడం ఒక వరం లాంటిది..!


### ఎమ్మార్వో కార్యాలయం నందుచలివేంద్రం ఏర్పాటు. ఎమ్మార్వో, ఉదయ్ భాస్కర్ రాజు





**బద్వేల్ మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చడం లాంటిదని బద్వేల్ ఎమ్మార్వో ఉదయభాస్కర్ రాజు తెలిపారు. బద్వేల్ పట్టణంలోనిఎమ్మార్వో ఆఫీస్ నందు, ఎమ్మార్వో శుక్రవారం మంచి నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించినఅనంతరం . ఎమ్మార్వో ఉదయ్ భాస్కర్ రాజు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లని మంచినీటిని ఏర్పాటు చేయడం జరిగిందని నాకు ఎంతో సంతోషంగా ఉందని, ఇక్కడ ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఆర్డీవో ఆఫీసు, మరియు ఎంపీడీవో ఆఫీసు, ఉండడం వలన అనేకమంది ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి వారి వారి అవసరాల నిమిత్తం వందల మంది వస్తుంటారని, ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజల దాహాన్ని తీర్చడమే కాకుండా, వడదెబ్బ తగలకుండా మంచి నీరుఎక్కువగా తీసుకోవాలని ఎండ ఉన్న ప్రాంతాలలో ఎక్కువసేపు ఉండకూడదని వడదెబ్బ తగిలే ప్రమాదం అధికంగా ఉంటుందని ప్రజలు సాధ్యమైనంత వరకు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అదేవిధంగా వేసవికాలం ఉన్నంతవరకు బద్వేల్ రెవెన్యూ సిబ్బంది సహకారంతో ప్రజలకు ఉచిత మంచినీటి సౌకర్యం అందజేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విఆర్వోలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మంచినీటిని అందజేశారు.

## మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ



**కడప, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం శంకరాపురం చెందిన నూక నూకనబోయిన శివ యాదవ్ మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో కడప నగరం సబ్ జైలు సమీపంలోని శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మిత్ర బృందం అభిమానుల ఆధ్వర్యంలో దృశ్యాలతో గజమాలతో సత్కరించి కేక్ కటింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పది మందికి సాయం చేసే గుణం ఉన్న మనిషి మనసున్న సోదరుడు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఈరోజు వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేయడం వృద్ధుల నడుమున జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉండాలని కొనియాడారుఈ కార్యక్రమంలో కంట ఆనంద్ బాబు, సగినాల కాదు నాన్న శ్రీనివాసులు, అంద్రా శంకర్ రెడ్డి తిరుమల శెట్టి రఘు రాం, పొన్నాల శివశంకర్ సుబ్బు తదితరులు పాల్గొన్నారు.




## అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ మీటింగ్



**కడప, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాను సారంగా జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసే వాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు న్యాయ సేవా సదన్ కడప నందు "అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెయిల్స్, అప్పీళ్లు, ష్యూరిటీలు, నగదు సర్యూటీలు, సాధికార కమిటీ, చట్టపరమైన సహాయం డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్స్, మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్లు ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్, ఎం చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, ఎం సౌజన్య, ఎన్.నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ, పి. ప్రవీణ్ కుమార్ మరియు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.